క్లుప్తంగా

ఘనంగా టీఆర్‌ఆర్ ట్రస్ట్ వార్షికోత్సవం



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న తిప్పల రమణారెడ్డి, గోవింద్

పెదగంట్యాడ: టీఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడలోని దయాల్‌రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో 1000 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధినేత తిప్పల రమణారెడ్డి, కార్పొరేటర్ దల్లి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు



మాట్లాడుతున్న యుకో బ్యాంక్ రీజనల్ హెడ్ మోతీలాల్

ఉక్కునగరం: ఖాతారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని యుకో బ్యాంక్ రీజనల్ (ఆంధ్రా, తెలంగాణ) డిప్యూటీ సర్కిల్ హెడ్ బి.మోతీలాల్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ యుకో బ్యాంక్ శాఖ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖాతాదారుల సౌకర్యం కోసం సేవలను మరింత విస్తృతం చేయనున్నామన్నారు. సీనియర్ ఖాతాదారుల ను సత్కరించారు. బ్రాంచ్ మేనేజర్ బి.సతీష్‌కుమార్, ఉక్కు అధికారులు ఆర్‌పీ శర్మ, కె.సంజీవరావు, శేగల్, స్టీల్‌ప్లాంట్ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

కూర్మన్నపాలెం: మనస్థాపానికి గురై ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలివి.. 86వ వార్డు పరిధి ఉడా ఫేజ్–1లో ఎం.లలిత(60) భర్త కృష్ణంరాజుతో కలిసి నివాసముంటున్నారు. లలిత కొద్ది సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం లలిత భర్త కృష్ణంరాజు ఒక బెడ్‌రూమ్‌లో నిద్రపోతుండగా, పక్క బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని లలిత ఆత్మహత్యకు పాల్పడింది. కృష్ణంరాజు లేచి చూసేసరికి లలిత మృతి చెంది ఉండడంతో వెంటనే దువ్వాడ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు భర్త కృష్ణంరాజు షిప్‌యార్డ్ రిటైర్డ్ ఉద్యోగి కాగా, కుమార్తె డిగ్రీ చదువుతోంది.

‘ఉక్కు’ను కాపాడుకుందాం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ముందుకు సాగుదామని ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఉక్కుహౌస్‌లో శుక్రవారం జరిగిన పోరాట కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే తాను ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా రాజీనామా చేశానన్నారు. రేపటి ఎన్నికల టీడీపీ–జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్ అంశాన్ని చేరుస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాస్ ప్రసంగించిన సమావేశంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.



గాజువాక జోనల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



నడుపూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల విన్యాసం



భెల్‌లో సంసిద్ధ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత సంక్షేమ సంఘం సభ్యులు

● ఘనంగా గణతంత్ర దినోత్సవం

మురిసిన మువ్వన్నెల పతాక



మాట్లాడుతున్న, బీహెచ్‌ఈఎల్ ఈడీ జితేందర్ రెడ్డి



దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న జోనల్ డీసీ శ్రీనివాసరావు



పెదగంట్యాడ జంక్షన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక : భారత 75వ గణతంత్ర దినోత్సవాన్ని గాజువాకలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాజువాక జోనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు, జోనల్ కమిషనర్ పి.సింహాచలం, ఏఎంహెచ్‌వో డాక్టర్ కిరణ్ కుమార్, సూపరింటెండెంట్ కె.రమణ , 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి పాల్గొన్నారు.

● గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ శ్రీవల్లి ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ త్రినాథరావు పాల్గొన్నారు.

● గాజువాక కోర్టు కాంప్లెక్స్‌లో 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఇ.రాజేంద్రబాబు, వై.శ్రీలక్ష్మి, వి.పల్లవి, వై.ప్రేమలత, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

● 72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి జెండా ఆవిష్కరించారు. మహిళా విభాగం వార్డు అధ్యక్షురాలు పి.ధనలక్ష్మి, సిరట్ల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

● 66వ వార్డు ఏక్యూజే ఉర్దూ పాఠశాల, ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలల్లో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ జెండాను ఆవిష్కరించారు.

● స్థానిక డిజైర్ సొసైటీ ఆశ్రమంలో విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని రాంబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, సొసైటీ మేనేజర్లు లక్ష్మణ్, రజిని పాల్గొన్నారు.

● స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ సంతోష్ జెండా ఆవిష్కరించారు.

స్టీల్‌ప్లాంట్‌లో..

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీజీఎం (వర్క్స్) ఎ.కె. సోఫ్టీ జెండా ఎగరవేశారు. సీజీఎంలు యు.శ్రీధర్, ప్రవీణ్ కుమార్, జీఎంలు పాల్గొన్నారు.

● ఉక్కు డీఏవీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంజీవరావు జెండా ఎగరవేశారు.

● సీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీజీఎం (వర్క్స్) ఎ.కె. సోఫ్టీ జెండా ఎగరవేసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీ నాయకులు పాల్గొన్నారు.

● స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. నాయకులు వై.మస్తానప్ప, ఎన్నేటి రమణ, సంపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: 75వ వార్డు పెదగంట్యాడ జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నాగిరెడ్డి జాతీయ జెండా, వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు.మార్టుపూడి పరదేశి, కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, నరసింహపాత్రుడు, ఇమ్రాన్,నాయకులు పల్లా చినతల్లి తదితరులు పాల్గొన్నారు.

● పైడిమాంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంత్రి శంకర నారాయణ ఆధ్వర్యంలో నడుపూరులో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

● నడుపూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● 73 వార్డు వినాయక నగర్‌లో హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొరుసు సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత జెండా ఎగరవేశారు.

● ఇస్లాంపేట జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయిని ప్రమీల నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి జెండా ఎగరవేశారు.

● ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సీతానగరంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి రాజశేఖర్ జెండా ఆవిష్కరించారు.

భెల్ (హెచ్‌పీవీపీ)లో..

అక్కిరెడ్డిపాలెం: భెల్ (హెచ్‌పీవీపీ)లో నిర్వహించిన వేడుకల్లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) ఎస్.జితేందర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. సంస్థ సీనియర్ ఉద్యోగి జి.శ్రీనివాసరావుతో కలిసి జెండా ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ యూనిట్‌లో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేస్తున్నామన్నారు. రూ.500 కోట్లు లక్ష్యం సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. సంసిద్ధ్ స్కూల్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మేనేజర్లు ప్రసాద్, గౌరీ శంకర్, హెచ్‌ఆర్ హెడ్ రాజు, పలు యూనియన్ల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

● ఆటోనగర్ వాసీవాలో వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు అనార్‌బాబు, పర్వారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ పారిశ్రామిక వేత్తలను జ్ఞాపికలతో సన్మానించారు.

● ఐలాలో ఐలా కమిషనర్ జయచంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఐలా చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, మాజీ చైర్మన్లు శేష గిరిరావు, సాంబశివరావు, కొల్లి సత్యనారాయణ, వాసీవా మాజీ అధ్యక్షుడు ఎ.కె.బాలాజీ పాల్గొన్నారు.

● అక్కిరెడ్డిపాలెం జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం ఎం.ఎల్.ఎస్.కాంతం జెండా ఎగరవేశారు. రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

● మింది జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం ఆంజనేయ, అక్కిరెడ్డిపాలెం, మింది, నాతయ్యపాలెంలోని ఎంపీపీ స్కూల్స్‌లో హెచ్‌ఎంలు జెండా ఎగరవేశారు.

● 69వ వార్డు సువర్ణ శ్రీనివాసం వద్ద, హరిజనజగ్గయ్యపాలెం ఎంపీపీ స్కూల్ వద్ద కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి జెండా ఎగురవేశారు.

కూర్మన్నపాలెం: వడ్లపూడి కణితి పీహెచ్‌సీ ఆవరణలో డాక్టర్ శివయ్య జెండాను ఆవిష్కరించారు.

● 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● 86వ వార్డు దువ్వాడ బ్రిడ్జి సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. సంఘం సెక్రటరీ గాలి ఆనంద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

వీఎస్ఈజెడ్‌లో..

అగనంపూడి: దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిపాలనా భవనం వద్ద జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. వీఎస్ఈజెడ్ జేడీసీ ప్రవీణ్‌కుమార్, స్పెసిఫైడ్ ఆఫీసర్ వరప్రసాద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

● అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, ఆర్‌ఎంవో డాక్టర్ ఉష జెండా ఎగరవేశారు. ఆస్పత్రి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

● అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.సుశీల్‌కుమార్ జెండా ఎగరవేశారు.

● అగనంపూడి జెడ్పీ హైస్కూల్లో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. హెచ్‌ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

● లంకెలపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

● లంకెలపాలెం నిస్ట్ కళాశాలలో సంస్థల చైర్‌పర్సన్ బులుసు వీర్రాజమ్మ జెండా ఎగరవేశారు.

● దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో రెక్టార్ వి.మధుసూదనరావు పతాకావిష్కరణ చేశారు.

వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో..

అక్కిరెడ్డిపాలెం: గాజువాక జేవీ గార్డెన్స్ వద్ద గల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రధాన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వీవీఎస్ఎం రాజా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, కార్పొరేటర్లు బి.ఎస్.పాత్రుడు, మహ్మద్ ఇమ్రాన్, రాజాన రామారావు, ఇల్లపు వరలక్ష్మి, గుడివాడ లతీష్, ఇన్‌చార్జిలు వాసు, మహాలక్ష్మి నాయుడు, కోమటి శ్రీనివాస్, విశాఖ జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి పూర్ణానంద శర్మ, రెడ్డి జగన్నాథం, అచ్చింనాయుడు, డైరెక్టర్లు యువశ్రీ, ప్రమీల, గుజ్జారి లలిత, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

● 68వ వార్డు పంచవటిలో నిర్వహించిన వేడుకల్లో పోవా ప్రతినిధులు పాల్గొన్నారు.



స్టీల్ వైఎస్సార్‌టీయూసీ కార్యాలయం వద్ద ..



డిజైర్ సొసైటీలో ..



అగనంపూడి ఆస్పత్రిలో..



సీ భవనంలో జెండా ఎగరవేస్తున్న సీజీఎం సోఫ్టీ



అగనంపూడి హైస్కూల్లో జెండా ఎగరవేస్తున్న 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి



87వ వార్డులో జెండాకు గౌరవ వందనం చేస్తున్న కోమటి శ్రీనివాసరావు



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఉరుకూటి చందు



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ శ్రీనివాసరావు



గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో..



కోర్టు కాంప్లెక్స్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి షణ్ముఖరావు



ఆటోనగర్‌లో జెండా వందనంలో పాల్గొన్న ఐలా కమిషనర్ జయచంద్ర, చైర్మన్ రఘు

ఎన్నికల శంఖారావం విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు

గాజువాక: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల శంఖారావాన్ని భీమిలి నుంచి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉరుకూటి రామచంద్రరావు (చందు) కోరారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు లక్షల మందితో భీమిలిలో నిర్వహించనున్న ఎన్నికల శంఖారావం, బహిరంగ సభలో గాజువాక నుంచి అత్యధిక మంది పాల్గొని గాజువాక ప్రాంతీయులకు ఉన్న అభిమానం చాటుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ దిశా నిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వీవీఎస్ఎం రాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, కార్పొరేటర్లు బీఎస్ పాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, రాజాన రామారావు, ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, గుడివాడ అనూష లతీష్, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ పూర్ణానందశర్మ, నాయకులు వాసు, మహాలక్ష్మినాయుడు, రెడ్డి జగన్నాథం కోమటి శ్రీను, యువశ్రీ , ప్రమీల, మస్తానప్ప, ప్రగడ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సభకు తరలిరావాలి

పెదగంట్యాడ: ఎన్నికల శంఖారావం సభకు తరలిరావాలని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు పిలుపునిచ్చారు. దయాల్‌నగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు నుంచి సీఎం సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా కుంచుమాంబ, దుర్గమాంబ పరస



అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి



పరసకు పోటెత్తిన జనం

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం గ్రామ దేవతలు కుంచుమాంబ, దుర్గమాంబ అమ్మవార్ల పరస వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, వైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు, 68వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్, 69వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు, నాయకులు అమ్మవార్లను దర్శించుకున్నారు. పరసకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి..

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు



కలెక్టర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న గాజువాక పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగ అప్పారావు , జీవీఎంసీ సూపరింటెండెంట్ రమణ , గాజువాక డీటీ త్రినాథరావు ,డాక్టర్ పాణిగ్రాహి , ఉపాధ్యాయుడు రాజారావు, న్యూపోర్ట్ ఎస్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయిని కృష్ణవేణి



ఉద్యోగులకు అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : విధుల్లో ఉత్తమ సేవలను అందించిన పలువురు జీవీఎంసీ, గాజువాక మండల, ఆరోగ్య కేంద్ర ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు ఆ అవార్డులు ప్రదానం చేశారు.

● గాజువాక మండల డిప్యూటీ తహసీల్దార్ కె.త్రినాథరావు, జీవీఎంసీ గాజువాక జోన్ సూపరింటెండెంట్ కె.రమణ, గాజువాక పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగ అప్పారావు కలెక్టర్ మల్లికార్జున నుంచి పురస్కారాలు అందుకున్నారు.

● జీవీఎంసీ గాజువాక జోన్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. గాజువాక జోనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఈ అవార్డులను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఉద్యోగులకు ప్రదానం చేశారు.

పెదగంట్యాడ: పెదగంట్యాడ పశు వైద్యశాలలో పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్ పాణిగ్రాహి, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీజీటీ (కెమిస్ట్రీ) పాలగుమ్మి రాజారావు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

● న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో లా అండ్ ఆర్డర్ ఎస్ఐగా పని చేస్తున్న పి.శ్రీనివాస్ కలెక్టర్, సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఉత్తమ గైడ్ కెప్టెన్‌గా కృష్ణవేణి

అగనంపూడి: ఉత్తమ గైడ్ కెప్టెన్‌గా అగనంపూడి జెడ్పీ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయిని పి.కృష్ణవేణి కలెక్టర్ నుంచి పురస్కారం అందుకున్నారు.

‘సిద్ధం’ కావాలి



మాట్లాడుతున్న ఉరుకూటి చందు

అగనంపూడి: వచ్చే సాధారణ ఎన్నికలకు అంతా సిద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ గాజువాక ఇన్‌చార్జి ఉరుకూటి చందు సూచించారు. అగనంపూడి పరిసర ప్రాంతాల్లో సిద్ధం బ్యానర్ల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సిద్ధం పిలుపుతో కార్యకర్తలు, నాయకుల్లో నూతనోత్తేజం కలుగుతోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ), వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, నాయకులు యలమంచిలి అప్పారావు, గెద్దాడ అప్పలరాజు, యలమంచిలి కృష్ణ ప్రసాద్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.